


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 227 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 22 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE :227 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 22 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న జగన్
- గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం వెనుకబాటులో ఉందని వెల్లడి
- ఉపాధి హామీ వ్యయం, పనిచేసిన కుటుంబాల సంఖ్య తగ్గాయని ఆరోపణ
- అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శ

- మిగతా2లో



పెన్ పవర్ డెస్క్:టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. చారిత్రకంగా ఈ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండేదని, కానీ గత రెండేళ్ల

- మిగతా2లో



## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు.. వర్మ వర్సెస్ పెండెం దొరబాబు

- పిఠాపురంలో మరోసారి భగ్గుమన్న టీడీపీ-జనసేన వర్గపోరు
- ప్రభుత్వ కార్యక్రమ ఫ్లెక్సీలో సీఎం ఫొటో లేకపోవడంపై వివాదం
- టీడీపీ నేత వర్మ, జనసేన నేత దొరబాబు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట
- క్రమశిక్షణ తప్పితే సహించేది లేదంటూ వర్మ ఘాటు హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఓ ప్రభుత్వ కార్యక్రమ ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా2లో

## అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్...

### ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రీన్యూ భారీ సోలార్ ప్లాంట్
- రూ. 5,400 కోట్ల పెట్టుబడితో ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రం
- ఏప్రిల్ 23న శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి పైగా ఉపాధి అవకాశాలు
- ఏపీలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ సంస్థ




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రీన్యూ ఎనర్జీ గ్లోబల్ (=వచీవఏ) ముందుకొచ్చింది. ఈ మెగా ప్రాజెక్టుకు ఏప్రిల్ 23న ముఖ్యమంత్రి చంద్రబాబు,

- మిగతా2లో

## గోర్ఖా సమస్యకు 6 నెలల్లో పరిష్కారం.. బీజేపీతోనే అది సాధ్యం

- దశాబ్దాల నాటి గోర్ఖా సమస్యకు పరిష్కారం చూపుతామన్న అమిత్ షా
- గోర్ఖా ప్రజల మనోభావాలను అర్థం చేసుకునే పార్టీ బీజేపీయేనని వ్యాఖ్య
- ఆరు నెలల్లోనే గోర్ఖాల ముఖంలో ఆనందాన్ని చూస్తారన్న అమిషా

- మిగతా2లో



## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ

- 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయారని ఆరోపణ
- మేం పాలన మార్పు కోరుకుంటున్నాం కానీ రేవంత్ రెడ్డికి కీడు జరగాలని కోరుకోవడం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ లేకుంటే ఆయన ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా నాయకులకు తొత్తుగా మారిపోయారని నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి విమర్శించారు. ఆయన మొదటి నుంచి

- మిగతా2లో





## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- కాల్పుల విరమణ పొడిగించడం ఇష్టంలేదన్న ట్రంప్
- ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని వ్యాఖ్య
- విరామ సమయంలో అదనపు ఆయుధాలను సమకూర్చుకుంటామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాల్పుల విరమణను పొడిగించడం తనకు ఏమాత్రం ఇష్టం లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని, ఒప్పందం కుదుర్చుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. చర్చల నేపథ్యంలో, ఈ విరామ సమయాన్ని వినియోగించుకుని

- మిగతా2లో



## చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది

- పెద్ద దస్తగిరి హత్య వెనుక వైసీపీ అగ్రనేతల హస్తం ఉందన్న పార్థసారథి
- దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువైన ఆస్తి పత్రాలు ఎలా దొరికాయని ప్రశ్న
- వైసీపీ అనుమతులపై కేంద్ర ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ కేవలం రాజకీయ పార్టీ కాదని, అది హత్యా రాజకీయాలకు అడ్డాగా మారిందని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనుక ఆ పార్టీ అగ్రనేతల హస్తం ఉందని మంత్రి ఆరోపించారు. చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ

- మిగతా2లో

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం



- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు

పెన్ పవర్ డెస్క్:అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమి ళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

**రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?**

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో

- మిగతా2లో



## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

- కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు తారుమారవుతాయన్న విజయ్
- విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయన్న విజయ్
- డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమన్న విజయ్

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తాయని, కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు ఈ ఎన్నికల్లో తారుమారవుతాయని ప్రముఖ సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు

- మిగతా2లో

## కేరళలో ఘోర విషాదం... బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి

- త్రిస్సూర్ పూరం వేడుకల్లో భారీ పేలుడు
- ఘటనలో 13 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం
- అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం, సహాయక చర్యలు ముమ్మరం
- ఘటనపై విచారణకు ఆదేశించిన అధికారులు

పెన్ పవర్ డెస్క్:కేరళలోని ప్రసిద్ధ త్రిస్సూర్ పూరం వేడుకల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో సోమవారం జరిగిన భారీ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ ఉత్సవాల్లో ఒకటైన త్రిస్సూర్ పూరం కోసం బాణసంచా సిద్ధం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు ధాటికి భారీగా మంటలు ఎగసిపడి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకోవడంతో కార్మికులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ప్రతి ఏటా మలయాళ నెల 'మాదం'లో పూరం నక్షత్రం రోజున త్రిస్సూర్‌లోని వడక్కునాథన్ ఆలయంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆసియాలోనే అతిపెద్ద పండుగల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ వేడుకకు పది లక్షలకు పైగా భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాల్లో బాణసంచా ప్రదర్శన

- మిగతా2లో






## ఆకాశవాణి తొలి స్వరకర్త బాలాంత్రపు రజనీ కాంతరావు

సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయనతొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్థరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్రదేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది.

తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన "జయభేరి, వాయించు నగారా గీతం" మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. ఆ తర్వాత అర్థశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు.

1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940-41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు.ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు.

రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల - మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం - సంక్లిష్టత, ప్రాచీనత - ఆధునికత, అచ్చ తెలుగు మాటలు - సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ధ విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి.ప్రయోగాలు - సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉషశ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంతరావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు.ఠాగూర్ అకాడమీ రత్న - రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహుకరించిన గౌరవ డాక్టరేట్,

కళారత్న అవార్డు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం - 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి ,ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి - అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ - మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి,

నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు

# అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్...

- మొదటి పేజీ తరువాయి

రీన్యూ సీఈఓ సుమంత్ సిన్హాతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 4,200 కోట్లతో 6 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ ప్లాంట్‌ను, మరో రూ. 1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను రీన్యూ నిర్మించనుంది. కేవలం 24 నెలల రికార్డు సమయంలోనే ఈ ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,100 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.సోలార్ పీవీ మాడ్యూల్స్, సెల్స్ తయారీకి అత్యంత కీలకమైన ఇంగోట్స్, వేఫర్లను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సోలార్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. 2015 నుంచి రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న రీన్యూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో రూ. 22,000 కోట్లతో దేశంలోనే

అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తోంది. తాజా ప్రాజెక్టుతో కలిపి రాష్ట్రంలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి పారిశ్రామిక ముఖచిత్రం మారనుందని నిపుణులు భావిస్తున్నారు.

## గోర్కా సమస్యకు 6 నెలల్లో పరిష్కారం.. బీజేపీతోనే అది సాధ్యం

పశ్చిమ బెంగాల్‌లోని కుర్సియాంగ్‌లో జరిగిన ఎన్నికల సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ... గోర్కా వర్గ ప్రజలకు భారీ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే దశాబ్దాల కాలం నాటి గోర్కా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన స్పష్టం చేశారు.గోర్కా ప్రజల మనోభావాలను, వారి ఆందోళనలను అర్థం చేసుకోగల ఏకైక పార్టీ బీజేపీయేనని, మరే ఇతర పార్టీ కూడా ఈ సమస్యను పరిష్కరించలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన

ఆరు నెలల్లోనే గోర్కాల ముఖంలో ఆనందాన్ని చూస్తారని... వారు శాంతియుతంగా జీవించేలా పరిష్కారాన్ని గుర్తిస్తామని హామీ ఇచ్చారు.

అయితే, తన ప్రసంగంలో అమిత్ షా ఎక్కడా నేరుగా 'గోర్కాల్యాండ్' లేదా 'ప్రత్యేక రాష్ట్రం' అనే పదాలను వాడకపోవడం గమనార్హం. కేవలం 'సమస్య పరిష్కారం' అనే అంశంపైనే ఆయన దృష్టి సారించారు.

## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

టీడీపీ కూటమి పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆమోదించిన లేబర్ బడ్జెట్, పథకం కింద పనిచేసిన కుటుంబాల సంఖ్య, మొత్తం వ్యయం వంటి అన్ని కొలమానాల్లోనూ పనితీరు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు.ఈ ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోందని జగన్ తెలిపారు. గత రెండేళ్లుగా జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు మందగించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. "టీడీపీ కూటమి ప్రభుత్వం అవినీతి, సంపదపై ఉన్న యావతోనే నిమగ్నమై ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టే సమయం వారికి లేదు" అని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మార్చుకొని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు.. వర్మ వర్సెస్ పెండెం దొరబాబు

- మొదటి పేజీ తరువాయి

ఫొటో లేకపోవడం తీవ్ర వివాదానికి, తోపులాటకు దారితీసింది. మంగళవారం పిఠాపురంలో ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్వీఎస్ఎన్ వర్మ గమనించి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో సీఎం ఫొటో పెట్టకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనేనని ఆయన జనసేన నాయకులను, అధికారులను నిలదీశారు.ఈ క్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబుతో వర్మకు వాగ్వాదం జరిగింది. ఇంతలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కల్పించుకుని వర్మపైకి దూసుకెళ్లడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాల కార్యకర్తలు ఒకరినొకరు నెట్టుకోవడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు.అనంతరం వర్మ మాట్లాడుతూ, దొరబాబు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "జనసేన, టీడీపీ ఒకే కుటుంబం. కానీ, వైసీపీ నుంచి వచ్చిన వారు ఇక్కడ పెత్తనం చెలాయిస్తే ఎలా? క్రమశిక్షణ తప్పితే తోలు తీస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తామంతా

కష్టపడితే, గెలిపించిన టీడీపీ నాయకులపైనే దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అవమానం జరిగితే సహించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటన పిఠాపురంలో కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపాన్ని మరోసారి బహిర్గతం చేసింది.

## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ

- మొదటి పేజీ తరువాయి

సీమాంధ్ర నాయకుల చేతిలో కీలుబొమ్మగానే ఉంటున్నారని అన్నారు. 2015లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో, వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చేయాలనే ఉద్దేశంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఆయనకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని విమర్శించారు. ఆయన ఆంధ్రా తొత్తులా మారి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మేం పాలన మార్పు కోరుకున్నాం తప్ప, భౌతికంగా రేవంత్ రెడ్డి కీడును తాము కోరుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారంటే అది కేసీఆర్ పుణ్యమే అన్నారు. కేసీఆర్ ఉద్యమించకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. అలాంటి ఉద్యమనాయకుడిని పట్టుకుని ఉరితీస్తానని అంటావా అని ప్రశ్నించారు.జగిత్యాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సమయంలోనే రేవంత్ రెడ్డి కావాలని మేడిగడ్డ పర్యటనను పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని, కానీ రేవంత్ రెడ్డి తానే ఎప్పటికీ ముఖ్యమంత్రిగా ఉంటానని చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అన్నీ గమనిస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీజేపీలో చేరారని... ఎన్డీఏకు, రేవంత్ రెడ్డికి మధ్య చంద్రబాబు వారధిగా ఉన్నారని అన్నారు. తనను చంద్రబాబు కాపాడుతారని ఆయన భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడంలేదని అన్నారు.

నాదెండ్ల భాస్కరరావు అంశం గురించి రేవంత్ రెడ్డి తెలియకుండా మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు నాదెండ్ల భాస్కరరావుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఆయనకు మద్దతుగా తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని వెల్లడించారు. తనను ఎవరూ తొలగించలేదని, తనంతట తానే రాజీనామా చేశానని అన్నారు. తనతో పాటు ఇందిరాగాంధీ, కాంగ్రెస్ సహా అందరూ నాదెండ్లకు మద్దతుగా నిలిచారని వెల్లడించారు. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదేమో అని విమర్శించారు.

## చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది

- మొదటి పేజీ తరువాయి

నేతలకు అలవాటుగా మారిందని అన్నారు.హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న వందల కోట్ల విలువైన ఆస్తి పత్రాలు ఎలా దొరికాయని ఆయన ప్రశ్నించారు. దస్తగిరి కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి, రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఆస్తుల గొడవల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. పెద్ద దస్తగిరి హత్యకు కారకులైన నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి పెద్ద దస్తగిరి హత్య వరకు వైసీపీ ఒకే తరహా నాటకాలు ఆడుతోందని, అధికారం

కోసం ఆ పార్టీ నేతలు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు. వైసీపీకి రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదని అన్నారు. జగన్ అండ్ కో పాపాలను ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. ఆ పార్టీ అనుమతులపై కేంద్ర ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.

## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- మొదటి పేజీ తరువాయి

అమెరికా సైన్యం అదనపు ఆయుధ సామాగ్రిని సమకూర్చుకుంటుందని ఆయన తెలిపారు. ఇరాన్‌పై దాడులు తిరిగి ప్రారంభించేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని, తాను ఆదేశిస్తే అదే జరుగుతుందని హెచ్చరించారు. తదుపరి చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణను కొనసాగిస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, కాల్పుల విరమణ కొనసాగించాలనుకోవడం లేదని అన్నారు. తమకు అంత సమయం కూడా లేదని తెలిపారు. కాగా, కాల్పుల విరమణ నేడో, రేపో ముగియనుంది.

## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

- మొదటి పేజీ తరువాయి

ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయని అన్నారు. ఎన్నికల్లో ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని అన్నారు. తరం మారిందని, సంప్రదాయ ఓటింగ్ లెక్కలు ఇప్పుడు చిత్తు కానున్నాయని జోస్యం చెప్పారు.డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమని, స్టాలిన్ సర్ ఇంటికే పరిమితమవుతారని జోస్యం చెప్పారు. బీజేపీకి చెందిన ఒక మంత్రి తనను నటుడు అంటున్నారని, నేను నటుడిని అన్న మాట వాస్తవమేనని, కానీ రాజకీయాల్లో మాత్రం నటుడిని కాదని అన్నారు. కానీ వీరు రాజకీయాల్లో నటులు అని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామని చెప్పి బీజేపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఒక్కడిని ఓడించడం కోసం అందరూ ఏకమయ్యారని వ్యాఖ్యానించారు.

## కేరళలో ఘోర విషాదం... బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

చాలా ప్రత్యేకం. దీనికోసం సిద్ధం చేస్తున్న షెడ్‌లోనే ప్రమాదం సంభవించింది.ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి నిపుణులైన వైద్యులను రప్పిస్తామని ఆయన అన్నారు. పోలీస్, ఫైర్, ఆరోగ్య, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల సమన్వయంతో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో 13 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. బాణసంచా నిల్వ, నిర్వహణలో భద్రతా లోపాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ విషాద ఘటనతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ ఉత్సవాలపై విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

- మొదటి పేజీ తరువాయి

సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

"సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

### తమిళనాడుకు గత వైభవమేదీ?

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై-బెంగళూరు-అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

### ఇప్పుడు ఏపీని చూడండి

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

# భగీరథ జయంతి వేడుకలు 23న కలెక్టరేట్‌లో నిర్వహణ

**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 21:** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శ్రీశ్రీశ్రీ భగీరథ జయంతి పురస్కరించుకుని ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద మీటింగ్ హాలులో జిల్లా స్థాయి అధికారిక వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.



పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# వ్యవసాయ అనుబంధ రంగాల్లో పురోగతికి కృషి చేయాలి





* జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 21:** జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు అధికారులు సమగ్రంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్య, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయా శాఖల ప్రగతి, ప్రభుత్వ పథకాల అమలుపై ఆయన విస్తృతంగా చర్చించారు.జిల్లాలో 119 కిలోమీటర్ల కోస్తా తీరప్రాంతం, 55 మత్స్యకార గ్రామాలు, 23 ఫిష్ లాండింగ్ సెంటర్లు, 4,641 బోట్లు, సుమారు 30 వేల మంది మత్స్యకారులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. మొత్తం లక్షా 30 వేల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొంటూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పీఎంఎంఎస్వై తదితర పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావాలని సూచించారు. డీప్ సీ ఫిషింగ్‌ను ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, మత్స్యకారుల సహకార సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయాలని ఆదేశించారు.పశు సంవర్ధక శాఖపై సమీక్షలో భాగంగా పశు కిసాన్ క్రెడిట్ కార్డుల పంపిణీ, పశుగ్రాసం సాగు, పశువులకు టీకాలు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2,331 మంది రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు అందించినట్లు తెలిపారు. వేసవి నేపథ్యంలో పశువులకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రకృతి వ్యవసాయం విస్తరణపై మాట్లాడుతూ జిల్లాలో 46 వేల మంది రైతులు 43,452 ఎకరాల్లో ఈ విధానం అనుసరిస్తున్నారని తెలిపారు. మరింత మంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, దేశీయ బియ్యం, చిరుధాన్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఉద్యాన శాఖలో 2025-26లో 34 వేల ఎకరాల విస్తీర్ణాన్ని 49 వేల ఎకరాలకు పెంచినట్లు వెల్లడించారు. ఆయిల్ పామ్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, ఎన్ఎంబీ, ఎంఐడీహెచ్ పథకాలు రైతులకు శాతం శాతం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2026-27లో ఎంఐడీహెచ్ పథకానికి రూ.3.28 కోట్ల బడ్జెట్ కేటాయించబడినట్లు తెలిపారు.పట్టు పరిశ్రమలో ప్రస్తుతం 2,164 ఎకరాల్లో మల్బరీ సాగు జరుగుతోందని, లక్ష్యాలకు అనుగుణంగా విస్తీర్ణం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు, ఎస్ఐఎఫ్టీ కాకినాడ ప్రిన్సిపాల్ డా.అంజలి, పశుసంవర్ధక శాఖ జేడీ డా.వి. శ్రీధర్, డా.గిరీష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి టీవీ సెరిల్, పట్టు పరిశ్రమ శాఖ డీడీ బి. గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

# జాతరో... జాతర





* ఘనంగా పోలమ్మ తల్లి జాతర
* మహిమగల తల్లికి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
* భక్తులను ఆకట్టుకున్న వివిధ వేషధారణలు

**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రియల్ 21:**గండేపల్లి మండలం తాళ్లూరు 16వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని చేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ డెక్కల పోలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతరను పురస్కరించుకొని తాళ్లూరు గ్రామ భక్తులే కాకుండా అధిక సంఖ్యలో ఇతర గ్రామాల నుండి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ జాతర మహోత్సవం 133 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తాళ్లూరు గ్రామ భక్తులకు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి , గ్రామ ప్రజల ఆరాధ్య దైవం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వేంచేసియున్న తల్లి పూర్వీకుల నుండి ఆరవాయితీగా జాతర మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాతర గ్రామ, గ్రామ ఇతరుల సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని జాతర అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తూ వస్తున్నమన్నారు. సోమవారం జాగరణ కార్యక్రమంతో ప్రారంభమై అన్నదాన కార్యక్రమం తో ముగుస్తుందన్నారు. 23వ తేదీ గురువారం అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి ప్రసాదం స్వీకరించి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరారు. జాతర వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గండేపల్లి ఎస్సై శివ నాగబాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

# అంగన్వాడీ సిబ్బంది సేవలు ప్రశంసనీయమం



**-పోషణ పక్వాడ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,ఏప్రియల్ 21:**కాకినాడ జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ప్రత్తిపాడు టీడీపీ పార్టీ కార్యాలయంలో 8 వ పోషణ పక్వాడ పోస్టర్‌ను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి,శంఖవరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ సిడిపిఓ పర్వత వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.రెండు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు మంచి అలవాట్లు నేర్పిస్తూ,పౌష్టికాహారం అందిస్తూ వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడీ సిబ్బందిపై ఉందన్నారు.తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని అభినందించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు చక్రవేణి,సూర్యకుమారి,వరలక్ష్మి,మంగారత్నం,రజని,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగణన పేరుతో మోసాలు ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

**పి. గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమరాజు**



**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:**డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా జనగణన కోసం సిబ్బంది ఇంటింటికీ రావడం ప్రారంభించారు. అయితే, ఇదే అదునుగా భావించి కొంతమంది మోసగాళ్లు కూడా రంగంలోకి దిగారు. జనగణన కు సంబంధించి జరిగే మోసలపై పి. గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమరాజు మాట్లాడుతూ ఆడవారి ఫొటోస్ తీసుకునే సమయంలో, ఫోటో లో బంగారం వేసుకున్నట్టు పడితే మీకు వచ్చే ప్రభుత్వ పథకాలు రావని, బంగారం ఒంటిమీద నుండి తీయించి, వారి కళ్లుగప్పి ఉదయిస్తున్న సంఘటన లు జరుగుతున్నాయి. అటువంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలి. జనగణన కు వచ్చిన ప్రభుత్వ వచ్చిన అధికారులు ఎవరు ఓటిపి అడగటం జరగదు . ఎవరైనా ఓటిపి అడిగితే పోలీసుల కు సమాచారం అందించాల్సిందిగా సీఐ కోరారు.

# మందపల్లి శనీశ్వర స్వామిని దర్శించిన టీవీ ఆర్టిస్ట్ సుడిగాలి సుదీర్



**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్21:**కొత్తపేట మండలం మందపల్లి శ్రీ శనీశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం ప్రముఖ టీవీ ఆర్టిస్ట్, జబర్దస్త్ టీం సభ్యుడు సుడిగాలి సుదీర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వాదాలు అందించారు.స్వామివారిని, అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించిన సుదీర్ భక్తి పరవశం చెందారు. ఆలయంలో నిర్వహణ, అభివృద్ధి పనులపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ మందపల్లి మందీశ్వర స్వామిని ఎప్పుడైనా దర్శించుకోవచ్చని తెలిపారు. ప్రతి శివాలయం లాగే ఈ ఆలయంలో కూడా భక్తులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా దర్శన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# స్పందించిన అధికారులు


పెన్ పవర్
మోక్షం ఎప్పుడు?

**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రియల్, 21**:మోక్షం ఎప్పుడు సైడ్ కాలువ లేక మురికి నీరు రోడ్డుపైనే మురికి నీటితో పెరుగుతున్న దోమలు అన్న వార్తకు అధికారులు స్పందించారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి పి గంగాధర్ స్వయంగా పంచాయతీ సిబ్బందితో ప్రస్తుతం నిలవ ఉన్న మురికి నీరును తొలగించి బీజింగ్ జల్లించారు. ఈ సందర్భంగా పెన్ పవర్ ప్రతినిధితో ఫోన్ ద్వారా వివరణ ఇచ్చారు. పంచాయితీలో నిధులు తక్కువగా ఉన్నందున కాలువల నిర్మాణం సాధ్యం కాదు. ఉన్నతాధికారులు ఆదేశాలతో త్వరితగతిన కాలువల నిర్మాణం (డ్రైనేజీ) చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



ప్రస్తుతం ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంట తవ్వించాలని ఇంటింటికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అవకాశం ఉంటే పంచాయితీ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఇంకుడు గుంట తవ్వించేందుకు చర్యలు చేపడతామన్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## చదువుల తల్లి కనకమహాలక్ష్మికి చిట్టూరి చేయూత



**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ ,21:**మండలమలోని తొండవరం మాజీ ఎంపిటిసి చిట్టూరి కృష్ణమూర్తి మనవడు విజయ్ కుమార్ నగదు ప్రోత్సాహం
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం గేదెల్లంక గ్రామానికి చెందిన గుత్తుల కనకమహాలక్ష్మి ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించింది. ఈమె తండ్రి గుత్తుల శ్రీను వైకల్యంతో ఇంటికే పరిమితం కావడంతో, తల్లి పద్మావతి కూలి పనులు చేసుకుంటూ కుమారుడు యోగేంద్రను ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, కుమార్తె కనకమహాలక్ష్మిని ముమ్మిడివరంలోని డా. ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదివిస్తుంది. తల్లి కష్టానికి ఫలితంగా కనకమహాలక్ష్మి చదువులో రాణించి ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో 470కి గాను 464 మార్కులతో 98.7 శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా అంబాజీపేట మండలం తొండవరం మాజీ ఎంపిటిసి, స్వయంకృషి అవార్డు గ్రహీత కీర్తిశేషులు చిట్టూరి కృష్ణమూర్తి మనవడు విజయ్ కుమార్, దుర్గ దంపతులు 5వేల రూపాయల నగదును ప్రోత్సాహంగా కనకమహాలక్ష్మి కుటుంబ సభ్యులకు అందించారు. కనకమహాలక్ష్మి ఇంటర్మీడియట్
ద్వితీయ సంవత్సరంలోనూ మంచి మార్కులు సాధించి జేఈఈ, ఏపిఈఏపి సెట్లలో మంచి ర్యాంకులతో ఇంజినీరింగ్ విద్యను అభ్యసించాలని కనకమహాలక్ష్మికి ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు.

## ఆవాస ప్రాంతాలలో బడిపిలిస్తోంది కార్యక్రమం



**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** మండలంలోని వాకలగరువు బుల్లియ్య కాలనీ పాఠశాల ఆవాస ప్రాంతంలో బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరములు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ఐదో తరగతి పాస్ అయిన, కాన్వెంట్లో చదువుతున్న విద్యార్థులను స్థానిక ఉన్నత పాఠశాల తొండవరం నందు జాయిన్ చేయాలని ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని, ఒత్తిడి లేని విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలో నే అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎన్ జిఎస్ గుప్తా, స్థానిక ఉన్నత పాఠశాల తొండవరం ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వరరావు, కెసిహెచ్ ఎన్. గణేష్ గారు, పిటిఐ× టీచర్లు పి. రాజేశ్వరి, జి. రాంబాబు, సిఆర్ ఎం.టి ,లు టి. నాగరాజు .ఎన్. . వెంకటేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.ద

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**కాట్రేనికోన పెన్ పవర్ ఏప్రియల్ 21:**పల్లంకుర్రు లో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మంగళవారం ఘనంగా ప్రారంభించారు.
ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధానంగా భావిస్తూ కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) ప్రకారం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడానికి ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.
రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా, తమ పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునే విధంగా ఈ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఇకపై రైతులు తమ ధాన్యాన్ని సరైన ధరకు, పారదర్శకంగా అమ్ముకునే అవకాశాన్ని ఈ కేంద్రం కల్పిస్తుందని, రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు. రైతులు ఎటువంటి సందేహాలు లేకుండా, స్వేచ్ఛగా తమ పంటను ఈ కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వరరావు, ఆకాశం శ్రీనివాస్,పి ఎస్ ఎన్ రాజు, చెల్లి సురేష్, కాశి శ్రీనివాస్, బడుగు పుల్లారావు, ఇసుక పట్ల గోవిందు, ఇసుక పట్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీ ట్రాక్టర్ డి వ్యక్తి మృతి

**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రియల్, 21 :**స్కూటీ ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శివ నాగబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన ఈర్ల సూరిబాబు వయసు( 56 ) మురారి అమ్మవారి గుడికి వెళ్లి దర్శనం అనంతరం స్కూటీపై తిరిగి వస్తుండగా, అమ్మవారి గుడి దాటిన తర్వాత పుంత రోడ్లో, వెనుక వస్తున్న ట్రాక్టర్, మృతుడి యొక్క స్కూటీ హ్యాండిల్ కి తగిలి, స్కూటీ నడుపుతున్న వ్యక్తి కుడివైపుకు, మృతుడు ఎడమవైపుకు రోడ్డుపై పడడం వల్ల, ట్రాక్టర్ యొక్క వెనుక చక్రం మృతుని తలపై నుండి వెళ్లి, తలకు బలమైన గాయం అవ్వడం వల్ల అక్కడికక్కడే చనిపోయినట్లు మృతుడు కుమారుడు ఇచ్చిన రిపోర్టుపై గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

# ఆత్రేయపురంలో మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన సదస్సు





ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 21:**ఆత్రేయపురం గ్రామంలో మహిళలు, పిల్లల భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహర్షి పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం, ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు మరియు బాలలపై జరిగే దుర్వినియోగ ఘటనల నేపథ్యంలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్రేయపురం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. రాము , మహిళలు మరియు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా ౹ాజుూ (పోక్సో )చట్టం ద్వారా పిల్లలకు లభించే చట్టపరమైన రక్షణ, బాధితులు ఎదుర్కొనే పరిస్థితులు, అలాగే ఫిర్యాదు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ చట్టం మహిళలు మరియు బాలల భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇక సైబర్ క్రైమ్ల విభాగంలో, సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న మోసాలు, ఫేక్ అకౌంట్లు, ఆన్లైన్ మానసిక వేధింపులు వంటి సమస్యలను వివరించి, వాటి నుండి ఎలా జాగ్రత్తపడాలనే దానిపై సూచనలు ఇచ్చారు. వ్యక్తిగత సమాచారం పంచుకోవడంలో జాగ్రత్తలు, అనుమానాస్పద లింక్లను క్లిక్ చేయకూడదనే అవగాహన, మరియు పిల్లల ఆన్లైన్ కార్యకలాపాలపై తల్లిదండ్రులు పర్యవేక్షణ అవసరాన్ని ప్రత్యేకంగా గుర్తు చేశారు.తల్లిదండ్రులకు పిల్లల పెంపకంలో మారుతున్న సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వారి ప్రవర్తన, స్నేహిత వర్గం, ఆన్లైన్ అలవాట్లపై నిరంతర పర్యవేక్షణతో పాటు, వారికి నైతిక విలువలు, భద్రతా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని అధికారులు సూచించారు.
ఈ అవగాహన సదస్సులో స్థానిక పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అలాగే పెద్ద సంఖ్యలో మహిళలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా సమాజంలో భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పోలీస్-ప్రజల మధ్య అనుసంధానం మరింత బలపడినట్లు భావిస్తున్నారు.


## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పాదయాత్ర



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్య సమస్యతో సర్జరీ చేయించుకున్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో మమేకమవ్వాలని కోరుతూ కొణిదెల ఫ్యామిలీ ఇంటి ఇలవేల్పు అయినటువంటి ఆంజనేయ స్వామి ఆశీస్సులు కొరకు యర్రవరం ప్రసన్నాంజనేయ స్వామి వారి గుడివరకు మంగళవారం జగ్గంపేట జనసేన నాయకులు, అభిమానులు పాదయాత్ర చేశారు. ముందుగా జగ్గంపేట రావులమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జగ్గంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, జనసేన కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజు, పుష్కర డీసీ కాకిలేటి బాబ్జి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగూలూరి రామ్ దీపు, సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్, జగ్గంపేట నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ సూరపురెడ్డి నరేష్, దేగల విజయ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బలిరెడ్డి గణేష్, రామిశెట్టి రాజు, సత్తి సోమరాజు, ఆరిగోళ్ళ రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పితాని వీరబాబు, దోగన్నేశ్వర రావు, మొగిలి వెంకట రమణ, జవ్వది నానీ, మండపాక శ్రీరామ్, ముమ్మన్నా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమలోని చందన స్వరూపుడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశిష్ట అతిథి దర్శనం

చందన స్వరూపుడు వెంకన్నస్వామిని దర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు సతీమణి





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 21:**కోనసీమ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన చందన స్వరూపుడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం ప్రముఖ అతిథి దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సతీమణి విజయ మాధవి, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న విజయ మాధవి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల మధ్య స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించగా, ఆమె భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల రద్దీ కూడా గణనీయంగా కనిపించింది.పూజల అనంతరం ఆమె స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సలాది నాగేశ్వరావు, ఆలయ అధికారులు కలిసి విజయ మాధవి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం జరిగిన ఈ సత్కారం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
స్థానికంగా తిరుమలతో సమానంగా భావించే ఈ చందన స్వరూపుడి వెంకటేశ్వర స్వామి ఆలయానికి రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. ముఖ్యంగా పర్వదినాలు, ప్రత్యేక సందర్భాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

## కోనసీమ తిరుమలలో భక్తి విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన సంఘటన

బంగారునామం చందన స్వరూపుడికి సమర్పించిన దంపతులు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 21:**కోనసీమ ప్రాంతంలో తిరుమలగా ఖ్యాతి పొందిన చందన స్వరూపుడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల ఆధ్యాత్మిక నమ్మకాలకు ప్రతీకగా మరోసారి నిలిచింది. సంతాన సాఫల్యం కోసం దేవుడిని ఆశ్రయించే భక్తుల్లో ఈ ఆలయానికి ప్రత్యేక స్థానం ఉంది. అదే విశ్వాసంతో విజయవాడకు చెందిన నిమ్మల శ్రీను--పద్మ దంపతులు స్వామివారిని ఆశ్రయించి, తమ మనోభీష్టాన్ని సాధించుకున్నట్లు భావిస్తూ కృతజ్ఞతార్పణగా ఆలయాన్ని దర్శించారు.
పిల్లలు కలగాలనే ఆకాంక్షతో ఏడువారాల పాటు నియమబద్ధంగా స్వామివారి దర్శనం చేసిన అనంతరం తాము సంతానం పొందినట్లు వారు విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న దంపతులు, 8.38 గ్రాముల బంగారు నామాన్ని స్వామివారికి విరాళంగా సమర్పించడం ద్వారా తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, వారి భక్తిని ప్రశంసిస్తూ స్వామివారి చిత్రపటాన్ని బహుమతిగా అందించారు.స్థానిక భక్తుల ప్రకారం, చందన స్వరూపుడి వెంకటేశ్వర స్వామి ఆలయం సంతాన ప్రాప్తి కోసం ప్రార్థించే వారికి విశేషమైన ఆధ్యాత్మిక ధైర్యాన్ని కలిగిస్తుందని చెబుతున్నారు. ఈ సంఘటనతో భక్తుల్లో విశ్వాసం మరింత బలపడటమే కాకుండా, ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్లో తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి పాల్గొని పేదలకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో గత రెండు సంవత్సరాలుగా నిరుపేదలకు భోజనం అందిస్తున్నానని తెలిపారు. పేదవారి ఆకలి తీర్చడంలో లభించే ఆనందం ఏ ఇతర పనిలో లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# మురుగునీరు సమస్యలు పరిష్కారం అయ్యేనా?

**అధికారులు తీరుపై ప్రజలు మండిపాటు**



**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** మాచవరం గ్రామ పంచాయతీ పరుధిలో మురుగునీరు వెళ్ళేందుకు అడ్డంకులు పట్టించుకోని అధికారులు, నాయకులు ... ఇదేనా గ్రామాభివృద్ధి అని ప్రజలు ప్రశ్నిస్తూ న్నా అటు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవ్వరికి పట్టన్నట్లు వ్యవహరిస్తున్న తీరు పై ప్రజలు మండిపాటు.. మురుగునీరు రహదారులపై ప్రవహిస్తున్నా పట్టించుకోని ఆధికారయంత్రాంగం, మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమలతో వ్యాధులు ప్రభల్లితాయని ప్రజలు భయభ్రాంతులగుతున్నారు

మాచవరం గ్రామ పంచాయతీలో మురుగునీరు కాలువాలు ఉన్నప్పటికీ వాటలో మురుగునీరు ప్రవహించేందుకు అనేక అడ్డంకులు కల్పిస్తున్నా వాటపై ఏవిధమైన చర్యలు తీసుకోని అధికారుల తీరు ఇదేనా అని ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నిస్తున్న ప్రజలు.. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో సచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సంకల్పించినా మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు కేలం ప్రచారాలకే పరిమితమయ్యి గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో ఏవిధమైన చర్యలు లేవని అధికారులు, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలోని పంచాయతీ వెనుక మురుగునీరు పారెందుకు మురుగునీరు కాలువ ఉన్నప్పటికీ మురుగునీరు పారేందుకు అడ్డు కట్టలు వేసినా పట్టించుకోని అధిలారుల తీరుపై ప్రజలు మండపడుతున్నారు. పంచాయతీ పరిధిలోని మురుగునీటి సమస్యను పరిష్కరించాలని మెరపెట్టుకున్నా పట్డించుకోవడంలేదని అవేదన వ్యక్తంచేస్తున్నారు. అలాగే బస్టాండ్ సమీపంలో ఉన్న మురుగు కాలువను కొంతమంది అడ్డుకట్టలు వేసినా పరిష్కార మార్గాలపై అధికారుల చర్యలు లేవు. సత్యసాయినగర్ కు చెందిన సుమారు 40 కుటుబాలకు చెందిన మురుగునీరు ప్రవహించడానికి అడ్డంకులు కల్పిస్తున్న స్థానిక కాలనీ వాసులు దీనిపై అధికారులు, ప్రజా ప్రతినిధులు మాకేమీ సంబంధం లేదనే తీరుగా వ్యవారిస్తున్న తీరుపై స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అయితే ప్రభుత్వం ఆదేశాలపై ఏమాత్రం గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే సంకల్పం అధికారులలో కనిపించడంలేదని ప్రజలు విమర్శలు. గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న మురుగునీరు కాలువ సమస్య, సత్యసాయినగర్ మురుగునీరు సమస్య, బస్టాండ్ సమీపంలో ఉన్న ముఖ్య సమస్యలను పరిష్కారం దిశగా ఇప్పటికైనా అధికారులు గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## గంగలకురు అగ్రహారంలో తప్పిన పెను ప్రమాదం
## పురాతన రావిచెట్టు కొమ్మ విరిగి దెబ్బతిన్న ఐసర్ వ్యాన్



**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** గంగలకురు అగ్రహారం గ్రామంలో మంగళవారం పురాతన రావిచెట్టు భారీ కొమ్మ విరిగిపడి తృటిలో పెను ప్రమాదం తప్పింది. రోడ్డుపై వెళ్తున్న ఐసర్ వ్యాన్‌పై కొమ్మ పడటంతో అందులో ఉన్న ఒకరికి గాయాలయ్యాయి. గ్రామ మధ్యలో, కనకదుర్గ గుడికి ఆనుకుని ఉన్న పురాతన రావిచెట్టు సగభాగం భారీ కొమ్మ విరిగింది. అదే సమయంలో అటుగా వస్తున్నాఏపీ02 టిహెచ్5346 నంబరు గల ఐసర్ వ్యాన్‌పై ఆ కొమ్మ నేరుగా పడటంతో వ్యాన్ క్యాబిన్ పాక్షికంగా దెబ్బతింది. విండ్‌షీల్డ్ అద్దాలు పగిలిపోయాయి.

భారీ శబ్దంతో కొమ్మ విరిగిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్యాబిన్‌లో ఉన్న ఒకరికి గాయాలు కావడంతో స్థానికులు ఆయనను బయటకు తీసి 108 అంబులెన్స్‌లో అమలాపురం ఏరియా ఆసుపత్రి తీసుకెళ్లారు.

## బడి పిలుస్తుంది కార్యక్రమంతో విద్యార్థుల చేరికకు అవగాహన ర్యాలీ




**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్21:** రావులపాలెం మండలం వేదిరేశ్వరం జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవాస్ ప్రాంతంలో మంగళవారం "బడి పిలుస్తుంది" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టారు. "పిల్లల భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు", "ప్రభుత్వ పాఠశాలలే మన భవిష్యత్తుకు బాట" అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సదుపాయాలు, నాణ్యమైన బోధనపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. మురళీకృష్ణ, పాఠశాల చైర్మన్ ఎం. సుబ్బాయమ్మ, ఎంఈఓ బి. శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు రామప్రసాద్, సర్వరాయుడు, కృష్ణారావు, పీడీ ప్రసాద్, సీఆర్ఎమ్‌టి ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా టీచర్ ఎంఎల్సీ బొర్రా గోపిమూర్తి హాజరై విద్యార్థుల చేరిక ప్రాముఖ్యతను వివరించారు. వైవీఎస్ఎన్ బాలాజీతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


## కాజులూరు మండలంలో సర్వసభ్య సమావేశం

**అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ**





**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 21:** కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో మండల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులూ, ప్రజా ప్రతినిధులూ విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ, మండలంలోని ముఖ్య సమస్యలైన రహదారి నిర్మాణాలు, మంచినీటి సదుపాయం కోసం బోర్ బావుల తవ్వకం, విద్య మరియు ఆరోగ్య రంగాల్లో మెరుగుదలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా, జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ జనగణన తప్పనిసరిగా నిర్వహించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మాత భారతి, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు , మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు వనుం వెంకట సుబ్బారావు, వైఎస్ ఎం పీపీ పెద్దిరెడ్డి వెంకటరమణ,తహశీల్దార్ జి.ఆర్.ఠాగూర్ , ఎంపీడీవో జె రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతి అభివృద్ధి అధికారులు మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ఈనెల 24న ప్రమాణ స్వీకారం చేయనున్న నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ఈనెల 24న ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించనున్నట్లు టిడిపి యువనేత, అన్నవరం బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తెలియజేశారు. మంగళవారం జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎమ్మెల్యే స్వగృహంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులను నాగేంద్ర చౌదరి దంపతులు కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. 24వ తేదీన అన్నవరంలో జరిగే ప్రమాణ స్వీకారం మహోత్సవానికి హాజరై ఆశీర్వదించవలసిందిగా ఎమ్మెల్యే దంపతులను కోరారు. అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో గల నాలుగు మండలాల ముఖ్య నాయకులను, కార్యకర్తలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, తదితరులను నాగేంద్ర చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి ప్రమాణస్వీకారం మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ ఉదయం 8 గంటలకు రావులమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని అక్కడే అల్పాహారం స్వీకరించి కార్లలో ర్యాలీగా అన్నవరం చేరుకుంటామని ఆయన తెలియజేశారు.

## కరణం అర్జున్ కు తుమ్మలపల్లి రమేష్ పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్, 21:** కిర్లంపూడి మండలం మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కరణం అర్జున్‌ను జగ్గంపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అర్జున్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

అలాగే ఆపరేషన్ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందేలా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్తామని, అలాగే కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ దృష్టికి కూడా తీసుకువెళ్లి సహాయం అందేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో గంధం ప్రభాకర్, దాడి చినబుజ్జి, చిక్కాల భగవాన్, లంకా. సత్యనారాయణ,నాగబోయిన శివ, కాయల మణికంఠ, కొలమూరి భద్ర, వంశీ,స్థానిక జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు

## గ్రామాల్లో పార్టీ బలోపేతం ప్రజలకు చేరువలో కార్యకర్తలు



**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:** గ్రామాలలో ప్రజలకు కార్యకర్తలు అందుబాటులో ఉండి పార్టీ సంక్షేమ పథకాలను వివరించాలని పార్టీ అబ్జర్వర్ అధికారపు జయలక్ష్మి సూచించారు. మండలంలో మాచవరం గ్రామం లో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గాధాల ఫణి, రవణం రాము ఆధ్వర్యంలో మంగళవారం 110,111 బూత్ లలో నాయకులు, కార్యకర్తులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టపర్తి బాలభారతి, క్లస్టర్ ఇంచార్జ్ పితాని కేశవ, అరిగెల బలరామ్మూర్తి, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,, యూనిట్ ఇంచార్జి దొమ్మేటి బాబు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షలు దొమ్మేటి శ్యామ్ 110 వ బూత్ కన్వీనర్ ఈతకోట సురేష్ కుమార్,111వ బూత్ ఇంచార్జ్ కాండ్రేగుల బాలకృష్ణ, దొమ్మేటి రామారావు, కేతా అర్జునుడు,విప్పర్తి నారాయణరావు, పితాని ఈశ్వరరావు, నేదునూరి రాజ్ కుమార్, మట్టపర్తి రెడ్డమ్మ, మట్టపర్తి వెంకటేశ్వరరావు, జలంధర్ కుమార్, సత్తాల నాగేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ లో వర్కర్ , హెల్పేర్స్ ఉద్యోగాలు.

**ఏలేశ్వరం మండలంలో ఒక వర్కర్, 5 హెల్పర్ పోస్టులు: సిడిపిఓ పద్మావతి.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రత్తిపాడు పరిధిలో అంగన్వాడి వర్కర్ , హెల్పేర్స్ పోస్ట్స్ ఖాళీలను ఆయా గ్రామాలకు చెందిన 10వ తరగతి ఉత్తీర్ణత పొంది 01.07.26 నాటికి 21 సంవత్సరములు నిండి,35 సంవత్సరములు లోపు వయస్సు గల అర్హత కలిగిన స్థానిక వివాహిత మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసినదిగా ఉత్తర్వులు జారీ అయ్యాయని సిడిపిఓ పద్మావతి మంగళవారం వెల్లడించారు. ప్రభుత్వం వారు నిర్దేశించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అనుసరించి ఈ ఖాళీలను వాటికి సూచించిన రిజర్వేషన్ కేటగిరికి సంబంధించిన కేటగిరికి చెందిన అభ్యర్థులతో గ్రామ/వార్డ్ కు చెందిన స్థానిక వివాహిత మహిళా అభ్యర్థుల భర్తీ చేయుటకు మెమో నెంబర్ 468/ఎ/2022, 20.04.2026 ప్రకారం జిల్లా స్త్రీ , శిశు అభివృద్ధి సాధికారత అధికారిణి ,జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కాకినాడ వారి ఆదేశాలు మేరకు ఈ దిగువ పేర్కొనబడిన ఖాళీలను భర్తీ చేయుటకు గాను సంబంధిత అర్హులైన వివాహిత మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ప్రత్తిపాడు ఐసీడీఎస్ కార్యాలయం నుండి పొంది తిరిగి అదే దరఖాస్తులను పూర్తి చేసి సంబంధిత ధృవ ప్రతముల నకళ్లను జతపరచి 6.5.2026 లోగా తిరిగి ఇదే కార్యాలయంలో అభ్యర్థి నేరుగా అందజేయాలని సిడిపిఓ పద్మావతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఏలేశ్వరం మండలంలో మొత్తం ఆరు ఖాళీలకు గాను, పేరవరంలో1వర్కర్ ఏలేశ్వరం మండలంలో ఏలేశ్వరం-1 భద్రవరం-1, సి రాయవరం, తిరుమాలి, మార్కండేయ పురం తదితర గ్రామాల్లో హెల్పర్లు ఖాళీలు ఉన్నాయన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదం -వాలీబాల్ కోర్టుకు పదివేల రూపాయలు అందించిన దాడి రాజగోపాల్.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 21:** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని దాడి రాజగోపాల్,( రాజా) అన్నారు, కిర్లంపూడి ఎస్సి పేటలో వాలీబాల్ కోర్టు అభివృద్ధికి స్థానిక వాలీబాల్ క్రీడాకారులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దాడి రాజగోపాల్ మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు మానసిక,శారీరక ఆరోగ్యం మెరుగు పరచడమే కాకుండా, తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు. క్రీడాకారులు ఉన్నతంగా ఎదిగేందుకు భవిష్యత్తులో తమ వంతు సహకారం అందిస్తానని వాలీబాల్ క్రీడాకారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెనగంటి రాజేష్,యల్లపు నానాజీ,శరకణం సంతోష్, పెంటకోట సాయి, దాడి రాజా మిత్ర మండలి సభ్యులు,వాలీబాల్ క్రీడాకారులు పందుగుల సూరిబాబు, నందికళ్ళ రమణ, సీకోలు దుర్గావెంకటరమణ, సాదే అనిల్, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పోతులూరులో పలు కుటుంబాలకు మురళీకృష్ణంరాజు పరామర్శ.






**-కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఏప్రియల్,21:** ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు పలు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరి 5000 చొప్పున రెండు కుటుంబాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారు.ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామానికి చెందిన చిన్నారి అప్పారావుకు ఇటీవల కాలంలో పక్షవాతం వచ్చి కాలు,చెయ్యి లాగడం వల్ల ఇంటి వద్దే ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న మురళీకృష్ణరాజు అప్పారావు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి 5000 రూపాయిలు ఆర్థిక సాయం అందచేసారు.అదే గ్రామానికి చెందిన మాది దేవుడుకు రెండు కిడ్నీలు పాడైపోయాయి.ఇంటి వద్దే విశ్రాంతి తీసుంటున్నాడు.విషయం తెలుసుకున్న మురళీకృష్ణంరాజు దేవుడును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడమే కాకుండా వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా తన వంతు అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పోతులూరు సర్పంచ్ బోండి రాంబాబు,శెట్టి సత్యనారాయణ, కోలా అప్పారావు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు,పంచాది రామ్మూర్తి (చంటిబాబు),తలారి రాజుబాబు,రేఖ కృష్ణ, నాగులపల్లి వీరబాబు,మాకవరపు రాజబాబు,రేఖ బాబురావు,చెక్కపల్లి బాబ్జి,టేకి రాజుబాబు,పోటూరి శ్రీను,చిన్నశీ ముసిలి,మాది నూకరాజు,సీకోలు ప్రసాద్,మాది సూర్యకుమార్ గారు,మాది రాంబాబు,బోండి కృష్ణ ,బోండి సుమంత్,పలివెల రామ్మోహన్,మాది నాగేశ్వరరావు,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏడువారాల వెంకన్నను దర్శించుకున్న సుడిగాలి





చందన స్వరూపుడు ప్రత్యేక పూజలు పాల్గొన్న సినీ నటుడు సుధీర్

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 21:**కోనసీమ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. ప్రముఖ సినీ నటుడు సుడిగాలి సుధీర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు ప్రత్యేకంగా కళకళలాడాయి. అభిమానులు, స్థానిక భక్తులు సుధీర్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఆయన కూడా ఎంతో వినయంతో భక్తులతో పలకరించి, స్వామివారి దర్శనం అనంతరం కొంతసేపు ఆలయంలో గడిపారు.దర్శన సమయంలో చందన స్వరూపుడైన శ్రీ వేంకటేశ్వర స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను సుధీర్ కుటుంబానికి అందజేశారు. అలాగే ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు సాంప్రదాయ బద్ధంగా సుధీర్‌ను సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ, కోనసీమలోని ఈ పవిత్రక్షేత్రంలో దర్శనం పొందడం ఎంతో ఆనందంగా ఉందని, స్వామివారి కృపతో తనకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని కోరుకున్నారు.ఇటీవల సినీ రంగంలో బిజీగా ఉన్నప్పటికీ, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇస్తూ తరచూ దేవాలయాలను సందర్శించడం తనకు అలవాటుగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్శనతో కోనసీమ ప్రాంతంలో మరోసారి ఈ ఆలయ ప్రాధాన్యం వెలుగులోకి వచ్చింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలపై అవగాహన





**'బడి పిలుస్తోంది' కార్యక్రమం జోరుగా**

**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 21:** మండల పరిధిలోని పెనుమళ్ల క్లస్టర్ కాంప్లెక్స్ పాఠశాల పరిధిలో 'బడి పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎంఈఓ-1 డేవిడ్, ఎంఈఓ-2 పి.జాన్ ఆధ్వర్యంలో పెనుమళ్ల గ్రామంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. "నేను బడికి పోతా" నినాదాలతో గ్రామంలో ప్రచారం చేస్తూ,1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులను మండల పరిషత్ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ఒత్తిడి లేని విద్యాబోధన ఇక్కడే లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సమీప ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించడం మంచిదని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,ఎంఈఓలు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెదపళ్ళలో శ్రీ గురు పీఠం ఆధ్వర్యంలో వైభవంగా శంకర జయంతి



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 21;**భారతీయ సనాతన ధర్మాన్ని, వేద విజ్ఞానాన్ని పునరుద్ధరించిన మహనీయులు ఆదిశంకరాచార్యులని శ్రీ గురు పీఠం వ్యవస్థాపకులు యిలపర్తి వెంకటేష్ శర్మ పేర్కొన్నారు. అద్వైత సిద్ధాంత కర్త "జగద్గురు" గా ప్రసిద్ధి చెందిన ఆయన జన్మించిన వైశాఖ శుద్ధ పంచమి రోజున మనం శంకర జయంతిగా జరుపుకుంటామన్నారు. పెదపళ్ళలో శ్రీ గురు పీఠం ఆధ్వర్యంలో మంగళవారం శంకర జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆది శంకరాచార్యుల మూర్తికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు,ఆరాధనలు,అర్చనలు నిర్వహించారు. అంగ రంగ వైభవంగా గ్రామోత్సవం జరిపారు. గ్రామోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యిలపర్తి సంహిత వీణానాదం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం వెంకటేష్ శర్మ జగద్గురువులు ఆది శంకరాచార్యుల వైభవాన్ని అందరికీ వివరించారు. సనాతన ధర్మం నిలబడింది అంటే ఆదిశంకరాచార్యుల చలవ వల్లేనని వెంకటేష్ శర్మ, వక్తలు తెలియజేశారు.ఆదిశంకరులు దక్షిణామూర్తి స్తోత్రం, వివేకచూడామణి, సౌందర్యలహరి,శివానందలహరి, శ్రీ సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రం, కాలభైరవాష్టకం, భజగోవిందం, శ్రీలక్ష్మి నృసింహ కరావలంబ స్తోత్రం ఇలా మానవాళికి మోక్షాన్ని ప్రసాదించే ఎన్నో స్తోత్రాలు రచించారని, రోజుకు ఒక్కసారి అయినా ఆది శంకరాచార్యుల వారిని తలచుకోవాలని, పిల్లలకు ఆయన గొప్పదనం వివరించాలని, ఆయన రచించిన మహోన్నతమైన స్తోత్రాలను పఠించాలని సూచించారు.అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో భాగంగా బ్రహ్మశ్రీ దొంతుకుర్తి కిరణ్, జ్యోతిష్య పండితులు బాదంపూడి నరసింహమూర్తి తదితరులను ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో టైలర్ కుమారుడికి ఆల్ ఇండియా 1,080 వ ర్యాంకు



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 21;**ఆల్ ఇండియా స్థాయిలో జరిగే జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన పేరూరి దివ్య నాగ మణికంఠ ఈశ్వరుడు 1,080 ర్యాంకు సాధించాడు. చెముడులంక జెడ్పీ హైస్కూల్లో పదో తరగతి వరకూ చదివిన ఈ విద్యార్థి రాజమహేంద్రవరం చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తల్లిదండ్రులు రవి,దేవి లు టైలరింగ్ పనిచేస్తుంటారు.టిప్ టాప్ టైలర్ గా లంక గ్రామంలో ఈ దంపతులకు మంచి గుర్తింపు ఉంది.గత ఎడాది వీరి పెద్ద కుమారుడు రామ సురేష్ కూడా జెఈఈ మెయిన్స్ లో 1,369 ర్యాంకు సాధించి అస్సాం సిల్చార్ ఎన్ఐటీ లో ఇంజనీరింగ్ చదువుతున్నాడు.అన్నయ్య కంటె తమ్ముడు కి ఇప్పుడు మంచి ర్యాంకు వచ్చింది.దేశంలో ప్రముఖ ఎన్ఐటి కళాశాలల్లో సీటు దక్కనుంది.అరుదైన ర్యాంకు సాధించిన ఈ విద్యార్థిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్పిటీసీ తోరాటి సీతామహాలక్ష్మి రాంబాబు తదితరులు అభినందించారు.

## అంగన్వాడి సహాయకుల దరఖాస్తులు స్వీకరన

**అల్లవరం, పెన్ పవర్, ఏప్రిల్ :**అల్లవరం మండలంలో తాడికోన, సామంతకుర్రు,ఓడలరేవు, కొమరగిరిపట్నం అంగన్వాడి సహాయకుల ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరిస్తనట్లు ఐసిడిఎస్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేసారు.స్థానికులైన వివాహిత స్త్రీలు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తుకోవాలని, ఈ దరఖాస్తులను 22-04-2026 నుండి 04-05-2026 సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తులను అమలాపురం శిశు అభివృద్ధి పధక అధికారి వారి కార్యాలయంలో నిర్ణీత గడువులోగా అందజేయాలని, తరువాత వచ్చే ధరఖాస్తులని స్వీకరించమని, పూర్తి వివరాలను అమలాపురం ఐసిడిఎస్ కార్యాలయంలోను ,మండల తహసీల్దార్ కార్యాలయంలోను, గ్రామ పంచాయతీ కార్యాలయాల లోను నోటీసు బోర్డు లలో ఉంచామని,అమలాపురం శిశు అభివృద్ధి పధక అధికారిణి రమాదేవి తెలిపారు.

## పీజీఆర్ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి



కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 21:** పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే అర్జీలకు సకాలంలో సముచిత పరిష్కారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన అర్జీలు, వాటి పరిష్కార ప్రగతిపై జిల్లా పీజీఆర్ఎస్ నోడల్ అధికారి పి. వాసుదేవరావు, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన, సంతృప్తికరంగా పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన పీజీఆర్ఎస్ అర్జీలను పారదర్శకంగా పరిష్కరించాలని, ప్రజల్లో ఈ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com


# రామచంద్రపురంలో రూ.40 కోట్ల అభివృద్ధి పనులు





మంత్రి సుభాష్ పాలనకు కూటమి నేతల ప్రశంసలు

**రామచంద్రపురం, పెన్ పవర్,ఏప్రిల్ 21:** గత 22 నెలల కూటమి పాలనలో రామచంద్రపురం పట్టణంలో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం చరిత్రాత్మకమని ఎన్డీఏ కూటమి నాయకులు తెలిపారు. స్థానికంగా నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ నిధులతో పాటు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా డయాలసిస్ యూనిట్ ఏర్పాటు, లెప్రసీ కాలనీలో ఇళ్ల మరమ్మతులు వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి పనులు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా జరుగుతోందని వెల్లడించారు.మొత్తం నియోజకవర్గంలో సుమారు రూ.130 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయని, పుష్కరాల దృష్ట్యా మరిన్ని నిధులు రానున్నాయని తెలిపారు. ఎన్డీఏ కూటమి ఐక్యత, ప్రజల మద్దతే ఈ అభివృద్ధికి కారణమని పేర్కొంటూ మంత్రి సుభాష్ సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, టిడిపి ఉపాధ్యక్షులు చందమామ వాసు, బిజెపి నాయకులు కొట్టువాడ హరిబాబు, ఎస్కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, క్లస్టర్ ఇంచార్జి కంచుమర్తి బాబురావు, అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి జాస్తి విజయలక్ష్మి, వార్డ్ ఇంచార్జి దొమ్మలపాటి విజయలక్ష్మి, తెలుగు యువత అధ్యక్షులు కుడుపూడి ఫణి తేజ , కూటమి పార్టీ నాయకులు కట్టా నాగేశ్వరావు, కవల నానాజీ, అల్లం శ్రీనివాస్, గుబ్బల రమణ, వైట్ల సూర్యప్రకాష్, మేడిశెట్టి సూర్యనారాయణ,పసుపులేటి సత్తిబాబు,గడి గోవిందు,బల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారుకూటమి పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.




## హిజ్రా హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష.



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 21;**హిజ్రా హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.15వేలు జరిమానా విధిస్తూ రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎస్ ఉమా సునంద తీర్పునిచ్చారు. దీనికి సంబంధించి రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జీ నరేష్ వివరాలను వెల్లడిస్తూ ఆలమూరు మండలం జొన్నాడలో 13 మే 2023 సంవత్సరంలో సంచలనం సృష్టించిన తాడేపల్లిగూడెం మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన (రాజమండ్రిలో నివాసం ఉంటున్న) మరపట్ల ఆనంద్ (ఆనంది) హిజ్రా హత్యకు సంబంధించి ఆలమూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా ఈ కేసును చాలెంజిగా తీసుకున్న పోలీసులు వారి వద్దగల సాంకేతిక పరిజ్ఞానంతో అతి తక్కువ సమయంలో దర్యాప్తు చేసి 30 మే 2023న కేతా భరత్ వెంకట సుదీర్ (పెద్ద కేతా), వీలు కళ్యాణ్ (కల్లి), సింగంపల్లి కార్తికేయ (సోను), లను ముద్దాయిలుగా గుర్తించి వారిని అరెస్టు చేసి విచారించగా ఆనందిని తామే హత్య చేసి ఆమె వద్ద గల రూ. 5 వేలను దొంగిలించి మృతదేహాన్ని ప్రక్కనే గల పంట కాలవలో పడేసినట్లు అంగీకరించడంతో ముగ్గురు ముద్దాయిలను కోర్టుకు హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అప్పటినుండి వాదోపవాదములు విన్న న్యాయమూర్తి ముగ్గురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ. 15 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు వారు తెలిపారు. అతి తక్కువ సమయంలో ముద్దాయిలను అరెస్టు చేసిన ఆలమూరు పోలీసులను జిల్లా ఎస్పీ, డీఎస్పీలు అభినందించారు.

## వాడపాలెం అభివృద్ధిపై ప్రజల ఆవేదన -- ఎమ్మెల్యే దృష్టి కోరుతూ విజ్ఞప్తి



**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్ 21:**కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాల్లో అసమానతలపై వాడపాలెం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆత్రేయపురం మండలంలో ఆలయాలు,మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయమని పేర్కొంటూనే,తమ గ్రామంపై తగిన దృష్టి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోందని టీం కుడిపూడి విష్ణుమూర్తి తెలిపారు.గ్రామంలో మారెమ్మ మాన్యం చెరువు అభివృద్ధి,సుబ్రహ్మణ్యం స్వామి ఆలయ మరమ్మత్తులు,పాత వంతెన పునర్నిర్మాణం,డంపింగ్ యార్డు ఏర్పాటు,మిగతా చెరువుల అభివృద్ధి,పంట కాలువలు,పిల్ల కాలువల శుభ్రపరిచే పనులు,ప్రత్యేక డ్రైనేజీ,యేటిగట్టు అభివృద్ధి,పోస్టాఫీస్ నూతన భవనం వంటి సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ఇటీవల కొత్తగట్టు డ్రైనేజీ నిర్మాణంపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ,ఇదే విధంగా వాడపాలెం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు.

## ఆలమూరు ఐసిడిఎస్ పరిధిలో 7 అంగన్వాడి సహాయకుల పోస్టులు ఖాళీ

**ఆలమూరు,పెన్ పవర్, ఏప్రిల్ 21;**ఆలమూరు మండలంలోని ఐసిడిఎస్ పరిధిలో 7 అంగన్వాడి సహాయకుల ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపివో ఏ గజలక్ష్మి మంగళవారం ఒక ప్రకటన తెలియజేశారు.అమె తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెదపల్ల సచివాలయం 1 పరిధిలో ఒక అభ్యర్థిని,పెనికేరు సచివాలయం -1 పరిధిలో ఒక అభ్యర్థిని,పెనికేరు సచివాలయం -4 పరిధిలో ఒక అభ్యర్థిని, చింతలూరు సచివాలయం - 1 పరిధిలో ఒక అభ్యర్థిని, చింతలూరు సచివాలయం -2 పరిధి లో ఒక అభ్యర్థిని మూలస్థానం సచివాలయం -3 పరిధిలో ఒక అభ్యర్థిని,పినపల్ల సచివాలయం -1 పరిధి లో ఒక అభ్యర్థిని అంగన్వాడి సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులైన వివాహిత స్త్రీలు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తుకోవాలని, ఈ దరఖాస్తులను 22-04-2026 నుండి 04-05-2026 సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తులను కొత్తపేట ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్ణీత గడువులోగా అందజేయాలని, తరువాత వచ్చే ధరఖాస్తులు స్వీకరించబడవని, పూర్తి వివరాలను కొత్తపేట ఐసిడిఎస్ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని సిడిపిఓ గజలక్ష్మితెలిపారు.

## కేవీ సత్యనారాయణ రెడ్డి తల్లి సూర్యావతి మృతి -- నివాళులు అర్పించిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం/కొత్తపేట,పెన్ పవర్,ఏప్రిల్ 21:** కేవీ సత్యనారాయణ రెడ్డి తల్లి కొవ్వూరి సూర్యావతి మంగళవారం కన్నుమూశారు. ఆమె మృతి కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తులను విషాదంలో ముంచెత్తింది.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి రావులపాలెంలోని వారి స్వగృహానికి వెళ్లి సూర్యావతి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ సూర్యావతి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సత్యనారాయణ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు, బంధువులు పాల్గొని సూర్యావతికి నివాళులర్పించారు.

## ఇంటి భోజనం ముద్దు-జంక్ ఫుడ్ వద్దు...



**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 21.**మండలంలోని కుటూరు సెక్టర్ పరిధిలో ఐసిడిఎస్ సిడిపిఓ మల్లిక,సూపర్వైజర్ వనజాక్షి ఆధ్వర్యంలో పోషణ పట్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్లిక మాట్లాడుతూ ఇంటి భోజనం ముద్దు,జంక్ పూడ్ వద్దని ఆరోగ్యానికి హానికరమని అంగన్వాడి సెంటర్ నందు నిర్వహించిన పోషణ పట్వాడ కార్యక్రమంలో బాలింతలనకు, తల్లిదండ్రులకు,అంగన్వాడి పిల్లలకు తెలిపారు.ఇంటి వద్ద మనం వండుకున్న భోజనమే మనకు ఆరోగ్యమని అన్నారు. బాలింతలకు శ్రీమంతం నిర్వహించారు.బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్,ఆయాలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ లో వర్కర్ , హెల్పేర్స్ ఉద్యోగాలు.

ఏలేశ్వరం మండలంలో ఒక వర్కర్, 5 హెల్పర్ పోస్టులు: సిడిపిఓ పద్మావతి.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 21:**ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రత్తిపాడు పరిధిలో అంగన్వాడి వర్కర్ , హెల్పేర్స్ పోస్ట్స్ ఖాళీలను ఆయా గ్రామాలకు చెందిన 10వ తరగతి ఉత్తీర్ణత పొంది 01.07.26 నాటికి 21 సంవత్సరములు నిండి,35 సంవత్సరములు లోపు వయస్సు గల అర్హత కలిగిన స్థానిక వివాహిత మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసినదిగా ఉత్తర్వులు జారీ అయ్యాయని సిడిపిఓ పద్మావతి మంగళవారం వెల్లడించారు.ప్రభుత్వం వారు నిర్దేశించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ల అనుసరించి ఈ ఖాళీలను వాటికి సూచించిన రిజర్వేషన్ కేటగిరికి సంబంధించిన కేటగిరికి చెందిన అభ్యర్థులతో గ్రామ/వార్డ్ కు చెందిన స్థానిక వివాహిత మహిళా అభ్యర్థుల భర్తీ చేయుటకు మెమో నెంబర్ 468/ఎ/2022, 20.04.2026 ప్రకారం జిల్లా స్త్రీ , శిశు అభివృద్ధి సాధికారత అధికారిణి ,జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కాకినాడ వారి ఆదేశాలు మేరకు ఈ దిగువ పేర్కొనబడిన ఖాళీలను భర్తీ చేయుటకు గాను సంబంధిత అర్హులైన వివాహిత మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ప్రత్తిపాడు ఐసీడీఎస్ కార్యాలయం నుండి పొంది తిరిగి అదే దరఖాస్తులను పూర్తి చేసి సంబంధిత ధృవ ప్రతముల నకళ్లను జతపరచి 6.5.2026 లోగా తిరిగి ఇదే కార్యాలయంలో అభ్యర్థి నేరుగా అందజేయాలని సిడిపిఓ పద్మావతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఏలేశ్వరం మండలంలో మొత్తం ఆరు ఖాళీలకు గాను, పేరవరంలో1వర్కర్ ఏలేశ్వరం మండలంలో ఏలేశ్వరం-1 భద్రవరం-1, సి రాయవరం, తిరుమాలి, మార్కండేయ పురం తదితర గ్రామాల్లో హెల్పర్లు ఖాళీలు ఉన్నాయన్నారు.


## ప్రత్తిపాడులో ఘనంగా ముగిసిన వేగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవం.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రియల్, 21:**
కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వేంచేసియున్న గ్రామదేవత వేగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారంతో ఘనంగా మగిసాయి..ఈనెల తొమ్మిదో తేదీన ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు 12 రోజులు పాటు కొనసాగాయి. అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకుని వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కటారి దుర్గా మల్లేశ్వర సాగర్ ఆర్థిక సహాయంతో ఉత్తరాంధ్ర కళాకారులు ప్రదర్శించిన వెరైటీ బుర్రకథ విశేషంగా ఆకట్టుకుంది.ఈ ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణ నిలిచిన జెయింట్ వీల్ ఎగ్జిబిషన్లు విశేషంగా ఆకట్టుకోగా వీటిని బుధవారం వరకు కొనసాగిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ వెలుగుల కొండలరావు (నాని )తెలిపారు.ఈ ఉత్సవానికి సహకరించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు ఈ సందర్భంగా నాని కృతజ్ఞతలు తెలియచేశారు.?

## చినరాజప్ప నివాసంలో టీడీపీ నేతల ఆత్మీయ విందు

పార్టీ బలోపేతంపై కీలక చర్చలు



**కాకినాడ పెన్ పవర్ ఏప్రిల్ 21:** కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పార్టీ నేతల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. అచ్చంపేటలో పెద్దాపురం ఎమ్మెల్యే, సీనియర్ నేత నిమ్మకాయల చినరాజప్ప నివాసంలో నిర్వహించిన ఆత్మీయ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు పాల్గొన్న ఈ సమావేశం పార్టీ భవిష్యత్ కార్యాచరణకు వేదికగా నిలిచింది.ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతంపై నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా పార్టీ కమిటీల నియామకం, సంస్థాగత నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. నాయకుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు రాబోయే రోజుల్లో ఇలాంటి ఆత్మీయ సమావేశాలను జిల్లా వ్యాప్తంగా మరింతగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ, పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చాహల్‌తో డేటింగ్ పుకార్లు ఫేక్.. కోహ్లీ లాంటి అబ్బాయి కావాలన్న యాంకర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో బిగ్ బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కలిసి ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో, వీరిద్దరు డేటింగ్ చేసుకుంటున్నారనే ప్రచారం జోరుగా ఊపందుకుంది. ఈ తప్పుడు ప్రచారంపై షెఫాలీ బగ్గా సోషల్ మీడియాలో తనపై వస్తున్న డేటింగ్ వార్తలపై ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా క్రికెటర్లతో తనని ముడిపెడుతూ వస్తున్న గాసిప్స్ పై తీవ్రంగా మండిపడింది. ప్రజల ఆలోచనా విధానం మరీ చిన్నదిగా ఉంది. ఒక డిన్నర్‌కు వెళ్తే అది డేటింగ్ అని ఎలా అనుకుంటారు? ఇలాంటి చిన్నచూపుతో నేను విసిగిపోయాను.. వాస్తవం ఏంటో నాకు, నా ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది.

### నా వ్యక్తిగత జీవితం వేరు!:

క్రికెటర్లతో రిలేషన్‌షిప్‌పై ఆమెకు స్పష్టమైన అభిప్రాయం ఉంది. ఇది నా వృత్తి (ాతీశీటవంంఱశీఅ).. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు.. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన లేదని షెఫాలీ బగ్గా తేల్చి చెప్పింది.

### కోహ్లీ లాంటి 'పర్ఫెక్ట్ పార్ట్నర్' కావాలి!:

తనకు కాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరిస్తూ, విరాట్ కోహ్లీ - అనుష్క శర్మ జంటను ఉదాహరణగా చూపించారు. విరాట్ ఎంత బిజీగా ఉన్నా అనుష్క పట్ల చూపించే ఆ అంకితభావం, ఆరాధన తనకు ఇష్టమని ఆమె పేర్కొన్నారు. తన భాగస్వామి తనతో ఉన్నప్పుడు పూర్తిగా తనకే సమయం కేటాయించాలని, తనపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలని ఆకాంక్షించింది. లగ్జరీల కంటే ప్రేమించే మనసు, తనను కేర్ చేసే గుణం ఉంటే చాలని షెఫాలీ బగ్గా వెల్లడించింది.

### కెరీర్‌పైనే ఫోకస్!:

ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే తన కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు షెఫాలీ బగ్గా వెల్లడించారు. ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మక లీగ్స్‌లో యాంకర్‌గా రాణిస్తున్న షెఫాలీ, త్వరలో బాలీవుడ్, సౌత్ ఇండియన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.

# ఐపీఎల్ తర్వాత టీమిండియా బీజీ షెడ్యూల్.. బీసీసీఐ తీరుపై గంభీర్, గిల్ అసంతృప్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ ఫైనల్ మే 31వ తేదీతో ముగియనుంది. అనంతరం భారత జట్టు వరుస సిరీస్ లతో బిజిబిజీగా ఉండనుంది. తీరిక లేకుండా మ్యాచ్ ల షెడ్యూల్ రూపొందించడంపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బీసీసీఐ (భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు)పై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. జూన్ 6 నుంచి -10 మధ్య ముల్లాన్ పూర్ లో భారత్, అఫ్గానిస్థాన్ మధ్య టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లతో ఎలాంటి సంబంధం లేదు. దీంతో అగ్రశ్రేణి ప్లేయర్స్ కి రెస్ట్ ఇచ్చి యంగ్ క్రికెటర్స్ ని బరిలోకి దింపాలని టీమిండియా మేనేజ్మెంట్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. జస్ ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా లాంటి సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. ఫస్ట్-క్లాస్ క్రికెట్ లో ఆకట్టుకున్న గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్, ఆకిబ్ నబీ, దేవదత్ పడిక్కల్ వంటి ప్లేయర్స్ ని అఫ్గానిస్థాన్ తో టెస్టు మ్యాచుకి సెలక్ట్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు బీసీసీఐ అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఐపీఎల్ 2026 ముగియగానే టీమిండియా వరుస సిరీస్ లతో తీరిక లేకుండా క్రికెట్ ఆడనుంది. జూన్ మాసంలో అఫ్గానిస్థాన్ తో టెస్టు మ్యాచ్, మూడు వన్డేలని ఆడబోతుంది. తర్వాత రెండు టీ20ల సిరీస్ కోసం ఐర్లాండ్ టూర్ కి వెళ్లనుంది. ఇక జులై నెలలో ఇంగ్లాండ్ గడ్డపై పర్యటించి ఆతిథ్య జట్టుతో ఐదు వన్డేలు, 3 టీ20 మ్యాచుల్లో తలపడనుంది. అలాగే జులై 23వ తేదీ నుంచి జింబాబ్వే, టీమిండియా మధ్య మూడు టీ20ల సిరీస్ స్టార్ట్ కానుంది. దీంతో వరుస సిరీస్ లతో ఆటగాళ్లు తీవ్రంగా ఇబ్బంది పడతాడంతో పాటు జట్టులో గాయాల బెడద పెరిగే ఛాన్స్ ఉందని కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్ పేర్కొన్నట్లు తెలుస్తుంది.

# సొంతగడ్డపై సన్ రైజర్స్ హ్యాట్రిక్... ఢిల్లీపై అద్భుత విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. సొంత మైదానం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ పరుగుల సునామీ సృష్టించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ అజేయ, విధ్వంసకర శతకంతో కదం తొక్కడంతో, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 47 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. సొంతగడ్డపై సన్‌రైజర్స్ కు ఇది వరుసగా మూడో విజయం. ఈ విజయంతో ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు వేయడమే కాకుండా, పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా, హైదరాబాద్ బ్యాటింగ్ ప్రదర్శన విధ్వంసక రీతిలో సాగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రత్యర్థి బౌలింగ్ ను ఊచకోత కోశాడు. కేవలం 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో 135 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో ఢిల్లీ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (37), ఇషాన్ కిషన్ (25) వేగంగా ఆడగా, చివరిలో హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 37) తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.భారీ లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ పోరాడినప్పటికీ, క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో లక్ష్యానికి దూరంగా నిలిచిపోయింది. నితీశ్ రాణా (30 బంతుల్లో 57), సమీర్ రిజ్వీ (41), కేఎల్ రాహుల్ (37) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా సన్‌రైజర్స్ బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. యువ పేసర్ ఎషాన్ మలింగ తన పదునైన బౌలింగ్‌తో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. కీలకమైన డేవిడ్ మిల్లర్ (0), ట్రిస్టన్ స్టబ్స్ (27) సహా మొత్తం 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. మరోవైపు, యువ స్పిన్నర్ హర్ష్ దూబే తన మాయాజాలంతో ఆకట్టుకున్నాడు. కేవలం 2 ఓవర్లు బౌలింగ్ చేసి 12 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీసి ఢిల్లీ ఓటమిని ఖాయం చేశాడు. దీంతో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 195 పరుగులకే పరిమితమైంది.ఈ గెలుపుతో సన్‌రైజర్స్ 7 మ్యాచ్‌లలో 4 విజయాలు, 8 పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి చేరింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించడం ఆరెంజ్ ఆర్మీ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

# ఇండియన్ సినిమా కింగ్ ఎవరో తేలిపోనుందా?

ఇండియన్ సినిమా కింగ్ ఎవరో తేలిపోనుందా?..దీనికి డిసెంబర్ సాక్ష్యంగా నిలవబోతోందా? అంటే ట్రేడ్ వర్గాలు అవుననే సమాధానం చెబుతున్నాయి. వివరాల్లోకి వెళితే...పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ పీరియాడిక్ వార్ డ్రామా -ఫౌజీ-. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఇమాన్వి





కథానాయికగా పరిచయం అవుతుండగా కీలక పాత్రల్లో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భాను చందర్, రాహుల్ రవీంద్రన్, చైత్ర జె అచర్, ప్రవీణ్ దాచారం నటిస్తున్నారు. 1932 నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ వార్ డ్రామా ఇది. ఇందులో ప్రభాస్ ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడిగా పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. దేశ భక్తి ప్రధానంగా సాగే రొమాంటిక్ వార్ యాక్షన్ డ్రామాగా దీన్ని ఓ ఫీల్ గుడ్ స్టోరీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సుదీప్ చటర్జీ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. భారీ క్యాన్వాస్‌పై మునుపెన్నడూ చూడని వార్ ఎక్స్ పీరియన్స్‌ని ఈ సినిమాతో అందించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రభాస్ లుక్స్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. -సీతారామం- వంటి వార్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ ఫీల్ గుడ్ లవ్ స్టోరీని అందించిన టాలీవుడ్ మణిరత్నం అంటూ ప్రశంసలు అందుకున్న హను రాఘవపూడి ఈ మూవీని కూడా అంతకు మించిన స్థాయిలో తెరపై ఆవిష్కరిస్తున్నారు. ముందు ఈ సినిమాని ఆగస్టు 15న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ డిసెంబర్‌కే వచ్చే ఆవకాశాలు కనిపిస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. అదే నిజమైతే షారుక్ ఖాన్ -కింగ్-కు భారీ ఝలక్ తప్పదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. షారుక్ ఖాన్ నటిస్తున్న యాక్షన్ డ్రామా -కింగ్-. సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని డిసెంబర్ 24న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవడం షారుక్‌కు చాలా అవసరం. అయితే ఇదే సమయంలో ప్రభాస్ -ఫౌజీ- రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. -ధురంధర్ 2- తరువాత సెంటిమెంట్‌లు పతాక స్థాయికి చేరడం, భారతీయుల భావోద్వేగాలకు ప్రధాన ప్రియారిటీ ఇచ్చే అవకాశం ఉండటంతో -కింగ్-కు భారీ ఝలక్ తగిలే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. గతంలో షారుక్ -డంకీ- టైమ్‌లో ప్రభాస్ సలార్-తో బరిలోకి దిగి విక్టరీని సాధించడం తెలిసిందే. ఈ దఫా మళ్లీ షారుక్, ప్రభాస్‌ల మధ్య ఆసక్తికరమైన పోటీ ఏర్పడే అవకాశం ఉందని, ఈ పోటీలో -ఫౌజీ-తో ప్రభాస్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ని దక్కించుకుని షారుక్‌ని వెనక్కి నెట్టి ఇండియన్ సినిమా కింగ్‌గా నిలిచే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలతో పాటు సినీ విమర్శకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ప్రభాస్ ఇండియన్ బాక్సాఫీస్ -కింగ్-గా నిలవడం లాంఛనమే.



**డెనిమ్ లుక్‌లో డెనిమ్‌లో అప్రయత్నంగా స్టైల్‌తో స్టన్‌లు చేసిన ప్రకృతి పావని**



**ధనశ్రీ వర్మ గ్రేస్‌ని మినిమల్ ఇంకా స్ట్రైకింగ్ స్టైల్‌తో పునర్నిర్వచించారు**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com